## మెరుగైన వైద్యం అందిస్తాం


సూపరింటెండెంట్ విజయకుమారి

చార్మినార్, మే 24: రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం కోసం అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తుందని .. పేట్ల బురుజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. విజయకుమారి అన్నారు. శనివారం పెట్ల బురుజు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రజిని రెడ్డి బదిలీ కావడంతో ఆమె స్థానంలో నిలోఫర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న టి. విజయకుమారి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలోనే అతి పెద్దదైన ఈ ఆసుపత్రిలో గర్భిణులు ప్రతిరోజూ వందలాదిమంది వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది సైతం రోగులను ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. రోగులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని ఆమె తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


లబ్ధిదారుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దూసరి శ్రీనివాస్‌గౌడ్

గోల్నాక, మే 24: తిలక్ నగర్‌కు చెందిన డి. అనుమమ్మ అనారోగ్యం భారిన పడి ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆమెకు మాజీ మంత్రి జి.హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.44వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును శనివారం గోల్నాక కార్పొరేటర్ క్యాంపు కార్యాయంలో బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు.

## 273 షాదీముబారక్ చెక్కుల పంపిణీ



ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం నాంపల్లి నియోజకవర్గం లోని 273 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.
– మెహిదీపట్నం, మే 24

# ఎమ్మెల్యే చొరవతో డ్రైనేజీ సమస్యకు మోక్షం


గోల్నాక లంక బస్తీలో పూడిక తీత పనులు పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

గోల్నాక, మే 24:గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంక బస్తీ వాసులకు ప్రధాన ససమస్యగా మారిన డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక చొరవతో మోక్షం లభించింది. గత కొన్ని రోజులుగా లంక బస్తీలో డ్రైనేజీ పైప్ లైన్లు పూర్తిగా కూరుకు పోవడంతో ఇండ్ల ముందు ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచి పోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదెర్కొన్నారు. ఈ సమస్యను బస్తీ వాసులు శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జలమండలి డీఎం విష్ణువర్ధన్‌కు సమస్యను ఫోన్ లో వివరించారు. వెంటనే అక్కడికి వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించడంతో పాటు యుద్ధప్రాదిపదిక సమస్య పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీంతో డీజీఎం రామకృష్ణ, మేనేజర్ రోహిత్ తో పాటు తమ సిబ్బందితో కలసి ఆయన లంకబస్తీలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడిన ఆమన సమస్యను పరిశీలించి డ్రైనేజీ పైప్ లైన్లు పూర్తిగా మూసుకు పోయాయని గుర్తించారు. తమ సిబ్బందితో పైప్ లైన్లలో పేరు పోయిన వ్యర్థాలను ఎట్ట కేలకు అతి కష్టం మీద శుభ్రం చేయించారు. దీంతో స్థానిక ప్రధాన సమస్యకు మోక్షం లభించడంతో స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలు శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

అంబర్ పేట, మే 24: యువత, మహిళలు శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని రత్నానగర్, సత్య నగర్ బస్తీల్లో పర్యటించారు. అక్కడ నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిరాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడు తూ.. స్కిల్స్ లేమితో స్థానికులకు ఉద్యోగాలు దక్కడం లేదని అన్నారు. యువత, మహిళలు కూడా తమలోని నైపుణ్యాలను పెంచుకోవడంలో ప్రాధాన్యత నీయాలని చెప్పారు. తద్వారా ఆర్థికంగా కూడా పటిష్టం అవుతారని మంత్రి చెప్పారు. రత్నానగర్, సత్యనగర్‌లలో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాలను పరిశీలించానని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రత్నానగర్‌లో ఓ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టానని చెప్పారు. ప్రస్తుతం బస్తీ జనాభా పరంగా విస్తరించినందున మరో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నారని నిర్మాణ పనులను పరిశీలించానని చెప్పారు. ఈ బస్తీల్లో కమ్యూనిటీ హాళ్లు, బస్తీ దవాఖానలు, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో నిధులను త్వరితగతిన కేటాయిస్తే సదుపాయాల కల్పనలో వేగం పెరుగుతుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


నల్లకుంట సత్యనగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# పశువుల వధను అడ్డుకోవాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ ప్రాణి మిత్రర సంఘ్ నేతలు

రవీంద్రభారతి, మే 24 : బక్రీద్ పండుగ సందర్భంగా జంతువుల వధను అడ్డుకోవాలని భారతీయ ప్రాణి మిత్ర సంఘ్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెక్రటరీ మహేశ్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ రితేష్ జాగిర్గర్, ఉపాధ్యక్షుడు జస్వత్ పటేల్‌లతో కలిసి అధ్యక్షుడు జస్రాజ్ శ్రీ మాల్ మాట్లాడుతూ.. నగరానికి పశువులు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. పక్రీద్ పండుగను పురస్కరించుకొని నగరంలో దాదాపు 10వేల పశువుల వధ జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. రాతపూర్వకంగా పర్మిషన్ ఉన్న పశువులు మాత్రమే నగరానికి తేవాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వశువులను రాకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అడ్డుకోవాలన్నారు. గూడ్స్ క్యారియర్‌లో వస్తున్న పశువులను అడ్డుకోవాలన్నారు. నగరంలో చుట్టుపక్కల దాదాపు 200 స్లాటర్ హౌసెస్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై గత మూడు రోజులుగా ట్రాన్స్‌పోర్ట్ కమిషన్ డీజీపీని కలిసేందుకు ప్రయత్నించిన సాధ్యమ కాలేదని వారు పేర్కొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి


పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉమా యాదవ్ తదితరులు

కాచిగూడ : రాజకీయాలకు అతీతంగా కాచిగూడ డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. నారాయణగూడ నాల పూడికతీత పనులను శనివారం ఆమె పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రజల సౌకర్యార్థం నాలా పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరేశ్, భీమ్రాజ్, సంతోష్, సూరి, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి


మున్సిపల్ దవాఖానలో వైద్య సేవలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్

గోల్నాక, మే 24: వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అంబర్ పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం డివిజన్‌లోని మున్సిపల్ దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో డెలివరీ పేషెంట్స్‌తో పాటు డయాలసిస్ బాధితులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక చొరవతో దవాఖాన విస్తరణలో భాగంగా 50 పడకలతో నూతనంగా నిర్మించేందుకు రూ. 5 కోట్లు మంజూరైనప్పటికీ, ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై వైద్య ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని, వైద్యులు నాగశ్రీ, సంధ్య,శ్వేత సంతోష్, శ్రీముని, బీఆర్‌ఎస్ నాయకులు షేక్ రఫీఫిక్, సూరజ్, అన్వేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రంగనాథస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తిరువెంగళాచారి, శేషాచార్యులు, ఏసీపీ కిరణ్‌కుమార్, మధిర సత్యనారాయణ, ముళ్లే రామేశ్వర్ తదితరులు

జియాగూడ, మే 24 : జియాగూడ శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రం గనాథస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. రథోత్సవానికి మందు శ్రీ దేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం ఆఖండ హారతి అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. స్వామివారి రథోత్సవం ఆలయం నుంచి ప్రారంభమై పురానాపూల్ వరకు కొనసాగి తిరిగి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరువెంగళాచార్యులు, ప్రతినిది, శేషాచార్యులు, ప్రధాన అర్యకులు శ్రీనివాస రంగనాథాచార్యులు, బద్రీనాథ్ చార్యులు, ఏసీపీ కిరణ్‌కుమార్, మధిర సత్యనారాయణ, ముళ్లేరామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రాజనరసింహను కలిసిన విజయ్ కుమార్



తెలుగు యూనివర్సిటీ, మే 24: నీలోఫర్ దవాఖాన సూపరింటెండెంట్‌గా డాక్టర్ విజయం కుమార్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఆయన దవాఖాన ఆవరణలో గల శ్రీ బంగారు లక్ష్మమ్మ దేవాలయంలో శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు లాలూ ప్రసాద్ రాథోడ్, ఉద్యోగులు శ్రీనివాస్ తదితరులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ విజయ కు మార్ ను మంత్రి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా చైన్ స్నాచర్ అరెస్ట్.. 4.5 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం


పట్టుబడిన 5బైకులు, వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ చంద్రమోహన్

మెహిదీపట్నం మే 24: బస్సులో ఎక్కుతున్న మహిళ పర్సులో నుంచి బంగారు ఆభరణాలు దొంగిలించిన మహిళా స్నాచర్ ను శనివారం మెహిదీపట్నం పోలీసులు అరెస్టు చేసి 4.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు టోలిచౌకి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ పశ్చిమ మం డలం డీసీపీ చంద్రమోహన్, ఏసీపీలు విజయ శ్రీనివాస్, సయ్యద్ ఫయాజ్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. మల్లేపల్లి మంగారు బస్తీలో నివసించే సంజన(20) మసీదులో వద్ద బిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నది. డబ్బులు సరిపోకపోవడంతో చైన్ స్నాచింగ్లు చేయాలని పథకం వేసింది. ఈనెల 22వ తేదీన మెహిదీపట్నం వద్ద వికారాబాద్ బస్సు ఎక్కుతున్న మహిళ పర్స్‌లో నుంచి బంగారు ఆభరణాలు దొంగిలించి పారిపోయింది. బాధిత మహిళా ఫిర్యాదుతో రంగంలోకి దిగిన మెహిదీపట్నం క్రైమ్ పోలీసులు సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా శనివారం సంజనను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద 4.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### ఫోన్ల దొంగల అరెస్ట్..

టోలిచౌకి చౌరస్తా సమీపంలో 14వ తేదీన స్విగ్గి బాయ్ శ్యాంకుమార్ తన స్విగ్గి ఆర్డర్లను ఫోన్‌లో పరిశీలిస్తుండగా పల్సర్ వాహనంపై వచ్చిన ముగ్గురు ఫోను లాక్కొని పారిపోయారు. బాయ్ తోటి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన టోలిచౌకి పోలీసులు సీసీ కెమెరాలు పుటే జీల ఆధారంగా శనివారం అజీజ్ బాగ్ ప్రాంతంలో మూడో నిందితుడైన దాసరి విల్సన్ అలియాస్ రాజు(19) పట్టుకున్నారు. గుండూరి జఫ్ఫారాజ్, పవన్ కుమార్ లతో కలిసి సెల్ ఫోన్ లాక్కొని పారిపోయినట్లు దాసరి విల్సన్ తెలిపాడని పోలీసులు తెలిపారు. ఇతడి వద్ద నుంచి ఒక సెల్ ఫోను ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

### మరో కేసులో ఇద్దరు దొంగలు అరెస్ట్
### ఒక ద్విచక్రవాహనం ఫోన్ స్వాధీనం

టోలిచౌకి నీరజ కాలనీలో నివసించే ఆలం ఈనెల 14వ తేదీన దుకాణానికి వెళ్లి వస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు దుండగులు అతని వద్ద నుంచి ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా శనివారం ఎస్.శివ, బి. భరత్‌లను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఓ సెల్ ఫోను, ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

### లంగర్ హౌస్‌లో దొంగ అరెస్ట్
### ఐదు ద్విచక్రవాహనాలు స్వాధీనం..

శంకర్పల్లి మండలం మహారాజ్ పేట గ్రామపంచాయతీ దొంతాన్ పల్లికి చెందిన వరియత్ గోపాల్ (47) తాగుడుకు బానిసగా మారి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నాడు. దొంగిలించిన ద్విచక్ర వాహనాలను రూ. 3000 నుంచి రూ.5000 వేల వరకు అమ్ముతున్నాడు. ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ఫిర్యాదులు అందడంతో లంగర్ హౌస్ పోలీసులు నిఘా పెట్టి శనివారం గోపాల్ ను పట్టుకొని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

## హార్టికల్చల్ అధికారి విజయ్ కుమార్ మృతి



కాచిగూడ, మే 24: గోల్నాక ప్రాంతానికి చెందిన జీహెచ్‌ఎంసీ డిపార్ట్ మెంట్ లోని హార్టికల్చర్ విభాగంలో అధికారిగా పనిచేస్తున్న కె.విజయ్ కుమార్(56)శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విజయ్ కుమార్ కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. నేడు హర్రస్ పెంటలోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వేర్వేరు ఘటనల్లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కాచిగూడ, మే 24: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. ఉప్పుగూడలోని కృష్ణా రెడ్డినగర్‌కు చెందిన అభిషేక్(29) శుక్రవారం అర్ధరాత్రి యాకత్ పుర–ఉప్పుగూడ రైల్వే స్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఉప్పుగూడలో మహిళ..

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. ఉప్పుగూడలోని లలితాబాగ్ ప్రాంతానికి చెందిన లక్ష్మీనారాయణ భార్య లక్ష్మి(49) వృత్తిరీత్యా కూలీ. శనివారం యాకత్ పుర– ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం


స్వరూప

కాచిగూడ, మే 24: ఇంటి నుంచి వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్ఐ పి.రవికుమార్ వివరాల ప్రకారం.. చెప్పల్ బజార్‌కు చెందిన ఎల్. స్వరూప శనివారం ఉదయం కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కలత చెందిన కుమారుడు శ్రీనాథ్ శనివారం రాత్రి కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### లంగర్ హౌస్‌లో..


ప్రభాతిరౌత్

మెహిదీపట్నం, మే 24: లంగర్ హౌస్ పరిధిలోఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన శనివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సాలార్జంగ్ కాలనీలో ఉండే ప్రభాతీ రౌత్ ఈనెల 12న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. ఆమెకు మతిస్థిమితం లేదు. గతంలో కూడా ఆమె ఇంట్లో నుంచి వెళ్లి రెండు రోజులకు తిరిగి వచ్చిందని, ఇప్పుడు పది రోజులైనా రాకపోవడంతో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

## తిరంగా ర్యాలీ..


తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఏసీపీ విజయ శ్రీనివాస్

**మెహిదీపట్నంలో..**

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తిరంగా ర్యాలీని నిర్వహించారు. గుడిమల్కాపూర్ చౌరస్తా నుంచి మెహిదీపట్నం చౌరస్తా వరకు ఈ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఆసిఫ్ నగర్ ఏసీపీ విజయ శ్రీనివాస్ గారిని ప్రారంభించారు. బీజేపీ నాయకులు భుజేందర్, పవన్ కుమార్, సాయి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ, మే 24: భారత సైనికులకు మద్దతుగా శనివారం కాచిగూడలోని పలు ప్రాంతాల్లో ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పోరుగు దేశాలు తట్టుకోలేక పోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, నందకిషోర్‌యాదవ్, చిట్టి శ్రీధర్, సుభాష్‌పటేల్, నర్సింగ్ యాదవ్, రమాదేవి, మల్లికార్జున్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


తిరంగా ర్యాలీలో పాల్గొన్న సి. వినోద్‌యాదవ్

# మాటల కన్నా పాటలు ప్రభావితం చేస్తాయి



జాతీయ జెండాలు పట్టుకొని జే జే లు పలుకుతున్న గాయకులు ఆమని, వక్తలు జేబీ రాజు

రవీంద్రభారతి, మే 15 : మాటల కన్నా పాటలు ప్రభావితం చేస్తాయని జాతీయ దళిత నాయకుడు జేబీ రాజు అన్నారు. సీల్‌వెల్ కార్పొరేషన్, శ్రుతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జైహింద్ ఇండియన్ ఆర్మీ (ఆపరేషన్ సింధూర్) పేరిట దేశభక్తి మిళిత హిందీ తెలుగు గీతాలు ఆమని సుభాష్ రాజన్, లలిత, శాంతి, శిరీష్, శరీత్ తదితరులు ఉత్తేజితంగా గానం చేసి శ్రోతలను ముగ్దులను చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేబీ రాజు మాట్లాడుతూ.. దేశ రక్షణ చేస్తున్న వీర సైనియకులకు జే జే లు పలుకుతూ గీతాలు ఆలపించి దేశభక్తిని చాటుకోవడం సముచితంగా ఉందన్నారు. దేశభక్తి కోసం మతాలకు అతీతంగా అందరినీ సమైక్యాగా ఉంచేది అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల గ్రూప్ అధినేత నంగనూరి చంద్రశేఖర్, ముత్యాల హరికిషన్, కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం

కాచిగూడ, మే 24: బస్ స్టాండ్ లో వృద్ధుడు అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ హెచ్.నరేశ్ వివరాల ప్రకారం.. అంబర్ పేటలోని ప్రేమ్‌నగర్‌కు చెందిన నాగుల ఎల్లయ్య(70)శుక్రవారం అంబర్ పేటలోని అలీకేఫ్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు ఎక్కి కాచిగూడ కమేలా బస్టాండ్‌లో దిగాడు. అక్కడి నుంచి ఇప్పటివరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య లక్ష్మి శనివారం రాత్రి కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

## గోల్కొండ బోనాల చైర్మన్ కు సన్మానం


చంటిబాబును సన్మానిస్తున్న కూరాకుల కృష్ణ

మెహిదీపట్నం, మే 24: ఆషాఢ మాసం బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి శాయశక్తులా కృషి చేస్తానని గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కె. చంటి బాబు అన్నారు. గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కే చంటిబాబును శనివారం నియోజకవర్గ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో ప్రతి ఏడు తెలంగాణ రాష్ట్రంలో బోనాలు గోల్కొండ కోట జగదాంబ ఎల్లమ్మ ఆలయం నుంచే ప్రారంభం అవుతాయని అన్నారు. జూన్ 26వ తేదీ నుంచి ఈ ఏడాది బోనాలు ప్రారంభం కానున్నాయని, నెల రోజులపాటు జరగనున్న బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని చంటిబాబు తెలిపారు.

## ఉస్మానియాలో అన్నదానం


ఉస్మానియా దవాఖానలో రోగులకు అన్నదానం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్

జియాగూడ, మే 24 : టీపీపీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఉస్మానియా దవాఖానలో రోగులకు శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనుకొండూరు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, చాంద్రా యణగుట్ట కాంటెస్ట్ ఎమ్మెల్యే బొయ్య నగేశ్, ప్రవీణ్, పీసీసీ కార్యదర్శి, టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్‌యాదవ్, పార్టీ సీనియర్ రాందీర్ సింగ్ ఠాగూర్ టీపీసీసీ కార్యదర్శి , కె. నరసింహనేత, ప్రధాన కార్యదర్శి (చేనేత విభాగం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఉస్మానియా దవాఖాన అర్ఎంవో డాక్టర్ రఫీ పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి


జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్‌తో కలిసి పర్యటిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం, మే 24 : బస్తీలలో రోడ్లపై చెత్త కుప్పలు లేకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఎప్పటికప్పుడు తరలించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శనివారం ఉదయం జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, సర్కిల్– 13 డిప్యూటీ కమిషన్ శశిరేఖతో కలిసి ఎమ్మెల్యే టోలిచౌకి, ఎండీ లైన్స్, సలార్ బ్రిడ్జ్ ప్రాంతాలలో పర్యటించారు. బస్తీలలో పేరుకు పోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని రఘు ప్రసాద్‌కు వివరించారు. దీనికి స్పందించిన అడిషనల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సంపర్క్‌క్రాంతి రైల్లో దొంగతనం

కాచిగూడ, మే 24: ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. నాగపూర్ ప్రాంతానికి చెందిన ధనుష్ (30)ఈనెల 21 వ తేదీన ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య అతని బ్యాగులో ఉన్న ఖరీదైన లాప్ టాప్,రూ. 3 వేల నగదు, ఐపాడ్ ను దొంగ లు దొంగలించారు. వెంటనే నాగపూర్ రైల్వే పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. కేసు న మోదు చేసుకొని తదుపరి విచారణ నిమి త్తం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. శనివారం కాచిగూడ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.